ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంటు లో మహిళా రిసర్వేషన్ అమలును రాజకీయం చేయకుండా మద్దతు ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయ పార్టీలను కోరారు.
2. వచ్చే ఏడాది కాలంలో కోటి మంది యువజనులకు AI లో శిక్షణ ఇస్తామని ప్రధానమంత్రి చెప్పారు
3. ఉపరాష్ట్రపతి సీ పీ రాధాకృష్ణన్ రెండు రోజుల పాటు తమిళనాడులో పర్యటిస్తున్నారు.
4. శ్రీలంకలోని గాలేలో జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్ట్ లో భారత్ ఈరోజు 288 పరుగులతో తన మొదటి ఇన్నింగ్స్ బ్యాటింగ్ పునఃప్రారంభిస్తుంది.

**PM - WOMEN RESERVATION**:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలలో మహిళా రిజర్వేషన్ల అమలును రాజకీయ వివాదంగా మార్చకుండా అన్ని పార్టీలు సమర్థించాలని కోరారు. ఎర్రకోట ప్రాకారాల నుండి జాతినిద్దేశించి చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో, మహిళలను గౌరవించడానికి ముందుకు రావాలని, దేశంలోని మహిళలు లోక్‌సభలోనూ, శాసనసభలలోనూ వీలైనంత త్వరగా 33 శాతం ప్రాతినిధ్యం పొందేలా చూడాలని ఆయన కోరారు. భారతదేశ విధానాలను రూపొందించడంలో మహిళలకు దోహదపడే అవకాశం లభించాలని ఆయన పేర్కొన్నారు.

**BYTE ... PM--WOMEN-RESERVATION**

NSD

**PM - COACHING/AI TRAINING**:

పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ నిర్ణయ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. దేశంలోని అగ్రశ్రేణి ఉపాధ్యాయుల నేతృత్వంలో నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ఇది ఒక విప్లవాత్మక అడుగు అని, ఇది మధ్యతరగతి కుటుంబాల కోచింగ్ ఖర్చులను వేల కోట్ల రూపాయలు ఆదా చేస్తుందని తెలిపారు.

అలాగే, రాబోయే ఒక సంవత్సరంలో కోటి మంది యువతకు AI రంగంలో శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాని వెల్లడించారు. దీనివల్ల ప్రపంచ ఏఐ రంగంలో యువత అగ్రస్థానంలో నిలిచేందుకు అవకాశం ఉంటుందని, దేశం ప్రధానంగా ఖర్చు, నాణ్యత, నైపుణ్యం అనే మూడు అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు.

**BYTE … PM-AI**

ఇదే కాకుండా, 5 నుండి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లోని ప్రతిభను గుర్తించేందుకు గ్రామాలు, నగరాలు, పాఠశాలల్లో ప్రత్యేక టాలెంట్ హంట్ నిర్వహించనున్నట్లు ప్రధాని తెలిపారు. ఎంపిక చేసిన పిల్లలకు దేశం తరపున రాణించేలా ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. నేడు క్రీడా రంగంలో భారత్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోందని, 2030లో భారత్ కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనుందని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

NSD

**AMIT SHAH-RAJASTHAN VISIT:**

కేంద్ర హోంమంత్రి సహకార శాఖ మంత్రి అమిత్ షా, ఈరోజు రాజస్థాన్‌లోని అల్వార్‌లోని అల్వార్ సరస్ డైరీ కాంప్లెక్స్‌లో కొత్త డైరీ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే, వివిధ మిల్క్ యూనియన్‌లకు చెందిన డైరీ ప్రాసెసింగ్ ప్లాంట్లు పశువుల దాణా ప్లాంట్‌లను ఆయన వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్‌లోని 17 జిల్లాల్లో 6 వేల 262 కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి పనులకు వర్చువల్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. అదనంగా, రోజ్‌గార్ ఉత్సవ్ కింద కొత్తగా నియమితులైన

10 వేల 500 మందికి పైగా సిబ్బందికి నియామక పత్రాలు అందజేయబడతాయి. ఈ సందర్భంగా, కొత్త సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకుల ఏర్పాటును ప్రకటించడంతోపాటు, ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు నిధులను అమిత్ షా ఆన్‌లైన్‌లో బదిలీ చేయనున్నారు.

NSD

**VP - TAMIL NADU:**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు నుండి రెండు రోజుల పాటు తమిళనాడులో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన చెన్నై, చెంగల్‌పట్టు, తిరువూరు, తంజావూరు ప్రాంతాలలో జరిగే వివిధ విద్యా విషయక, స్మారక మరియు సాహిత్య కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈరోజు చెంగల్‌పట్టులోని ఎస్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ 22వ స్నాతకోత్సవంలో రాధాకృష్ణన్ పాల్గొంటారు. అలాగే చెన్నైలో నాగాలాండ్, మణిపూర్ పశ్చిమ బెంగాల్ మాజీ గవర్నర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఆయన హాజరవుతారు. అనంతరం, హిందూ మున్నాని వ్యవస్థాపకులు దివంగత కె. రామగోపాలన్ ఆలోచనలు రచనల ఆధారంగా రూపొందించిన 'ఎకోస్ ఆఫ్ ఎ నేషనలిస్ట్ మైండ్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి పాల్గొంటారు. రేపు తిరువారూర్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు 11వ స్నాతకోత్సవానికి ఆయన హాజరవుతారు.

NSD

**CBDT - FAST DS RULE:**

కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు CBDT, 'ఫారిన్ అసెట్స్ ఆఫ్ స్మాల్ టాక్స్‌పేయర్స్ - డిస్‌క్లోజర్ స్కీమ్ రూల్స్, 2026'ను నోటిఫై చేసింది. ఇది అర్హులైన పన్ను చెల్లింపుదారులు నిర్దిష్ట పన్ను లేదా ఫీజు చెల్లించడం ద్వారా కొన్ని వెల్లడించని విదేశీ ఆస్తులు, వెల్లడించని విదేశీ ఆదాయం లేదా ప్రకటించని విదేశీ ఆస్తులను డిక్లేర్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ పథకం ఈరోజు అమల్లోకి వస్తుంది. ఈ పథకం కింద డిక్లరేషన్ దాఖలు చేయడానికి చివరి తేదీ ఈ ఏడాది డిసెంబర్ 31. ఈ తేదీ తర్వాత ఎలాంటి డిక్లరేషన్ దాఖలు చేయడానికి వీలు లేదు. 'ఫారిన్ అసెట్స్ ఆఫ్ స్మాల్ టాక్స్‌పేయర్స్-డిస్‌క్లోజర్ స్కీమ్ 2026' అనేది ఫైనాన్స్ యాక్ట్, 2026

లోని చాప్టర్ IVలో ఉన్న ఒకేసారి చేసే స్వచ్ఛంద డిక్లరేషన్ పథకం. పన్ను చెల్లింపుదారులలో అవగాహన పెంచడానికి పథకంపై మెరుగైన అవగాహన కల్పించడానికి తన నిరంతర ప్రయత్నాలలో భాగంగా, ఆదాయపు పన్ను శాఖ ఈ పథకం నిబంధనలపై సమగ్రమైన FAQ పత్రాన్ని జారీ చేసింది.

NSD

**NTA-ANSWER KEYS:**

జాతీయ పరీక్షల సంస్థ NTA ఈరోజు UGC-NET జూన్ 2026, CSIR-NET, ICAR-ఆల్ ఇండియా ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ ఫర్ అడ్మిషన్ ఆల్ ఇండియా కాంపిటేటివ్ ఎగ్జామినేషన్ ఫర్ Ph.D. ప్రోగ్రామ్‌ల ప్రొవిజనల్ ఆన్సర్ కీలను విడుదల చేయనుంది. ప్రొవిజనల్ ఆన్సర్ కీలను తమ వెబ్‌సైట్‌లో ప్రచురించనున్నట్లు NTA సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపింది. అభ్యర్థులు NTA నుండి వచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని సూచించారు.

NSD

**EVE IMD- WEATHER:**

అరుణాచల్ ప్రదేశ్, గంగాటిక్ పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్‌లలో రేపటి వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ ఆరెంజ్ రంగు హెచ్చరికను జారీ చేసింది. రానున్న రెండు మూడు రోజుల్లో ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జమ్ము-కశ్మీర్, లడఖ్, జార్ఖండ్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈనెల 21వ తేదీ వరకు ఈశాన్య ప్రాంతంలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులు కొనసాగనున్నాయి. అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, సిక్కిం, తెలంగాణ, బీహార్, విదర్భ ప్రాంతాలలో రానున్న మూడు నాలుగు రోజుల్లో ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

NSD

**BALOCHISTAN-WAR CRIMES:**

పాకిస్థాన్ సైన్యం యుద్ధ నేరాలకు పాల్పడుతోందని, పౌరులనే లక్ష్యంగా చేసుకుంటోందని బలూచ్ నేత మీర్ యార్ బలూచ్ ఆరోపించారు. ఇటీవల సురాబ్‌లో జరిగిన వైమానిక దాడికి సంబంధించిన వీడియో ఫుటేజ్ బలూచిస్థాన్‌లోని స్థానిక ప్రజలపై సైనిక దురాక్రమణకు సాక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం సురాబ్‌లోని గిదార్ గోంధన్ ప్రాంతంలో పాకిస్థాన్ సైన్యం నిర్వహించిన సైనిక చర్యపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో మహిళలు, పిల్లలు, శిశువులతో సహా 30 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని ఆయన వెల్లడించారు. మరోవైపు పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. పాకిస్థాన్ బలగాల ప్రభావంతో నిర్వహించిన వివాదాస్పద ఎన్నికలు, లక్ష్యంగా చేసుకుని జరుపుతున్న హత్యలు, అమాయక ప్రజలను బలవంతంగా అదృశ్యం చేయడం, నిత్యావసరాల సరఫరాలో అంతరాలపై నిరసనకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

NSD

**ZIMBABWE- BOAT TOLL:**

జింబాబ్వేలోని కరిబా సరస్సులో ఓవర్‌లోడెడ్ ఫెర్రీ మునిగిపోవడంతో, 18 మంది పిల్లలతో సహా మృతుల సంఖ్య 72కి చేరింది. కరిబా పట్టణం నుండి వాయువ్య జింబాబ్వేలోని మారుమూల గ్రామీణ, మత్స్యకార ప్రాంతాలకు వెళ్తున్న ఈ ఫెర్రీ మంగళవారం నాడు భారీ అల్లకల్లోలమైన అలల తాకిడికి బోల్తా పడింది.

NSD

**US-FLOOD-DEATHS:**

అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలో ఈ వారం సంభవించిన తీవ్రమైన తుఫానులు మరియు వరదల కారణంగా కనీసం ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు.

NSD

**TEST CRICKET – INDIA:**

పురుషుల క్రికెట్‌లో, గాలే అంతర్జాతీయ స్టేడియంలో శ్రీలంకతో జరుగుతున్న మొదటి టెస్ట్ మ్యాచ్ రెండో రోజున భారత్ తన తొలి ఇన్నింగ్స్‌ను నిన్నటి ఓవర్‌నైట్ స్కోరు 2 వికెట్ల నష్టానికి

288 పరుగుల వద్ద ప్రారంభించనుంది. నిన్న ఆట ముగిసే సమయానికి దేవదత్ పడిక్కల్ 131 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, రిషబ్ పంత్ 27 పరుగులతో క్రీజులో ఉన్నారు.

NSD

**PM - WOMEN RESERVATION**:

Prime Minister Narendra Modi has urged all parties to support the implementation of women's reservation in Parliament and state assemblies without making it a political fight. In his Independence Day address to the nation from the ramparts of Red Fort, Mr Modi asked them to step forward to honour women and ensure that country's women secure 33 per cent representation in the Legislative Assemblies and the Lok Sabha as soon as possible. He said that women should be given the opportunity to contribute to shaping India’s policies.

(**Byte - Narendra Modi)**

**AMIT SHAH-RAJASTHAN VISIT**:

Union Home and Cooperation Minister Amit Shah will lay the foundation stone of a new dairy plant at the Alwar Saras Dairy Complex in Alwar, Rajasthan today. He will also e-inaugurate the Dairy Processing Plants and Cattle Feed Plants of various milk unions. At the event, the e-foundation stone will be laid and various development works worth 6 thousand 262 crore rupees across 17 districts of Rajasthan will be e-inaugurated. Additionally, appointment letters will be distributed to more than 10 thousand five hundred newly appointed personnel under the Rozgar Utsav. On the occasion, Mr Shah will also announce the formation of new Central Cooperative Banks and will remotely transfer funds to beneficiaries of various welfare schemes through Direct Benefit Transfer. The Ministry said that these beneficiaries will include those covered under the Pradhan Mantri Fasal Bima Yojana and the Pradhan Mantri Kisan Samman Nidhi Yojana.

**VP - TAMIL NADU**:

Vice-President CP Radhakrishnan will be on a two-day visit to Tamil Nadu beginning today. During the visit, he will participate in a series of academic, commemorative, and literary events in Chennai, Chengalpattu,

Thiruvarur, and Thanjavur. Today, Mr. Radhakrishnan will attend the 22nd Convocation of the SRM Institute of Science and Technology in Chengalpattu. He will also attend the first death anniversary function of former Governor of Nagaland, Manipur and West Bengal, in Chennai. Later, the Vice-President will attend the release of the book 'Echoes of a Nationalist Mind' in Chennai. The book is based on the thoughts and writings of the late K. Ramagopalan, founder of Hindu Munnani. Tomorrow, the Vice-President will attend the 11th Convocation of the Central University of Tamil Nadu in Thiruvarur. He will thereafter participate in the Ruby and Silver Jubilee Valedictory Celebrations of SASTRA Deemed University at Thanjavur.

**CBDT - FAST DS RULE**:

Central Board of Direct Taxes (CBDT) has notified the Foreign Assets of Small Taxpayers - Disclosure Scheme (FAST-DS) Rules, 2026. It enables eligible taxpayers to declare certain undisclosed foreign assets, undisclosed foreign income, or undeclared foreign assets, on payment of a specified tax or fee. The Scheme will come into force from today and the last date for filling a declaration under this scheme is 31st December this year. No declaration can be filed after this date. The Foreign Assets of Small Taxpayers-Disclosure Scheme 2026 is a one-time voluntary disclosure scheme contained in Chapter IV of the Finance Act, 2026. The Income Tax Department has issued a comprehensive FAQ document on the scheme and rules as part of its continued efforts to enhance taxpayer awareness and facilitate a better understanding of the scheme. It added that the FAQs provide clear and concise explanations of the for the benefit of taxpayers and other stakeholders.

**NTA-ANSWER KEYS**:

National Testing Agency (NTA) will release the provisional answer keys for UGC-NET June 2026, CSIR-NET, ICAR-All India Entrance Examination for Admission and All India Competitive Examination for Ph.D. programmes today. In a social media post, NTA said, the provisional answer keys will be published on its website. It advised candidates to rely only on official communication from NTA.

**EVE IMD- WEATHER**:

The India Meteorological Department (IMD) has issued an orange colour warning for heavy to very heavy rainfall over Arunachal Pradesh, Gangetic West Bengal, Odisha, Uttar Pradesh, and Uttarakhand till tomorrow. Heavy rainfall conditions are also likely to prevail over Chhattisgarh, Gujarat, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Konkan, Goa, Madhya Maharashtra, and Madhya Pradesh over the next two to three days. Similar weather conditions are likely to prevail over the northeastern region until the 21st of this month. The Meteorological Department has also predicted thunderstorms accompanied by lightning and gusty winds over the Andaman and Nicobar Islands, Andhra Pradesh, Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal, Sub-Himalayan West Bengal and Sikkim, Telangana, Bihar, and Vidarbha over the next three to four days.

**BALOCHISTAN-WAR CRIMES**:

Baloch leader Mir Yar Baloch has accused the Pakistani military of committing war crimes and targeting civilians, claiming that video footage from the recent airstrikes in Surab provides evidence of military aggression against the local population in Balochistan. In a social media post, Mir Yar Baloch said, he plans to approach the International Criminal Court (ICC) over the Pakistani military operation in the Gidar Goandhan area of Surab on Tuesday, which resulted in the deaths of 30 civilians, including women, children, and infants. Meanwhile, the situation in Pakistan-occupied Jammu and Kashmir, PoJK remains tense, with protesters raising concerns about recent controversial elections conducted under the influence of Pakistani force, targetted killings and forced disappearances of innocent people and essential supply disruptions

**ZIMBABWE- BOAT TOLL**:

In Zimbabwe, the death toll has risen to 72 people, including 18 children, after an overloaded ferry capsized on Lake Kariba. The police today said, rescuers have recovered 26 more bodies, bringing the death toll to 72. The ferry overturned in strong waves on Tuesday while travelling from the town of Kariba to remote rural and fishing communities in northwestern Zimbabwe. Authorities have not yet confirmed how many people were on board or how many remain missing.

**US-FLOOD-DEATHS**:

In the United States, at least five people have died in severe storms and flooding across Indiana this week, authorities reported today. Heavy rains have caused rivers to reach record levels, forcing residents to evacuate in over a dozen counties.

**TEST CRICKET – INDIA**:

In Men's Cricket, India will resume their first innings at the overnight score of 288 for 2 against Sri Lanka on the second day of the first Test at the Galle International Stadium today. Devdutt Padikkal remained unbeaten on 131, while Rishabh Pant was on 27 when stumps were drawn yesterday evening.